


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 15 మే 2025

పేజీలు 11


రూ.60 లక్షల గోల్‌మాల్ అంటూ తీవ్ర ఆరోపణలు

కనీసం సంబంధం లేని వ్యక్తి సూత్రధారి

పోలీసు ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్న వైనం

మతలబు ఏమిటో అర్థం కాని పరిస్థితి

# మెడికల్ కళాశాలలో మెస్ బిల్లుల లొల్లి

పేజీ 3

**నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెస్ బిల్లుల లొల్లి తీవ్ర దుమారం రేపుతోంది. ఇటీవల మెడికల్ కళాశాలకు చెందిన విద్యార్థులకు డైట్ అందించేందుకు సంబంధిత సరుకులను రవాణా చేసే కాంట్రాక్టర్ వాటిని అందించేందుకు నిరాకరించాడు. తాము నెలనెలా మెస్ బిల్లులకు సంబంధించి అన్ని చెల్లించిన కూడా తమకు ఎందుకు పస్తులు పెడుతున్నారు అటూ వారు ప్రశ్నించిన నేపథ్యంలో అసలు వ్యవహారం బయటికి వచ్చింది. ఇందులో పెద్ద తలకాయలు ఉండడంతో వ్యవహారం మొత్తం గుట్టుచప్పుడు కాకుండా చేసేందుకు ఓ ఉన్నతాధికారి కీలకంగా వ్యవహరించినట్లు తీవ్రమైన దుమారం రేగుతోంది.**




అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

### పెద్ద తలకాయి పనేనా..

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి అత్యంత కీలకమైన అధికారి ఈ వ్యవహా రం మొత్తం వ్యవహారాన్ని చక్కబెడు తున్నాడు అని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెతాయి. ఇందుకు ప్రధానంగా ఆయన కీలకంగా వ్యవహరించి మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల విద్యార్థుల డైట్ వ్యవహారంలో ఆ అధికారి వ్యవహారం తీవ్రస్థాయిలో ఉండడంతో గుట్టుచప్పుడు కాకుండా చక్కబెట్టేందుకు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఉద్యోగి కానీ ఆమె ఖాతాలో ఎలా వేశారు....?

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి కనీసం ఆమె ఇటు ప్రభుత్వ అటు ప్రైవేటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగి కూడా కాకపోయినా ఆమె అకౌంట్ కు పెద్ద మొత్తంలో వేయడంతో ఈ అంశంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగి కానీ



పుట్టపర్తి పర్యాటక అభివృద్ధికి

# చేయూత నివ్వండి..

## ఎమ్మెల్యే పల్లె సింధూర..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తగిన చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. బుధవారం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని శిల్పారామం,పుడా పరిధిలో ఉన్న పార్కు స్థలాన్ని, చిత్రావతి పరివాహక ప్రాంతం, ఆంజనేయస్వామి విగ్రహం తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ప్రముఖ జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్, రోబిన్ పరిశీలించారు. చిత్రావతి నది సుందరీకరణ అభివృద్ధి పనులకు కార్పొరేట్ సోషియల్ రెస్పాన్స్ బ్యూలిటి నిధులతో అభివృద్ధి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర జాయ్ లూకాస్ జ్యువెలరీ ప్రతినిధులను కోరారు. పుడా పరిధిలో ఉన్న 14 పార్కుల అభివృద్ధికి తగిన తోడ్పాటు నివ్వాలనీ విన్నవించారు. శిల్పారామంలో తగిన మౌలిక వసతుల

మిగతా 3లో



మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు

# త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్

## మంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించిన... జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

గుత్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 15, 16వ తేదీలలో అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గుత్తి మండలం బేతాపల్లిలో పర్యటిస్తున్న సందర్భంగా బుధవారం, గ్రామం వద్ద హెలిప్యాడ్, సభా వేదిక మరియు రెన్యూ విండ్ ఎనర్జీ (జెఎంబి) ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ ను వెంటనే సిద్ధం చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని,

మిగతా 3లో

నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు

# వైభవంగా ప్రారంభం

రూ.40 లక్షలతో నిర్మించిన పలు కట్టడాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్

- దుర్గమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఊరేగింపు
- హరియానచెరువు నుంచి పాల కావడి ఊరేగింపు
- నసనకోటలో అంతటా ఆధ్యాత్మిక వాతావరణం




రాప్తాడు మేజర్ న్యూస్ :

రామగిరి మండలం నసనకోటలో దుర్గమాంబ జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానం వద్ద 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ప్రొటెక్షన్ వాల్ రైలింగ్ అదనపు సౌకర్యాలు నాగలకట్ట నిర్మాణాల ను ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. చాలా ఏళ్ల తర్వాత జాతర మహోత్సవం నిర్వహిస్తుండటంతో నసనకోటతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోంది. తొలి రోజు కార్యక్రమంలో భాగంగా దుర్గమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఊరేగింపు వైభవంగా సాగింది. హరియాన్ చెరువు గ్రామం నుంచి పాల కావిడి ఊరేగింపు కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి జలధివాసము కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల తర్వాత విగ్రహాన్ని పునఃప్రతిష్టించనున్నట్లు అర్చకులు తెలిపారు. అఖండ దీపారాధన, సభావందనము, గోపూజ, గంగపూజ, గణపతి పూజ, స్వస్తిపుణ్యాహావాచనము, అభయాంజనేయ స్వామికి జలాధివాసము వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, సిద్దార్థ దంపతులతో పాటు పంచాయతీ పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. నసనకోట గ్రామంలో చాలా ఏళ్ల తర్వాత ఈ ఉత్సవాలు జరుగుతుం డటం చాలా సంతోషంగా ఉందని, ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొనాలని శ్రీరామ్, సునీత విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల ఏర్పాట్లన్నీ వారు దగ్గరుండి పర్యవేక్షించారు..

## జిల్లా బంగారు దుకాణాల అసోసియేషన్‌తో లీగల్ మెట్రాలజీ శాఖ అవగాహన సదస్సు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ప్రపంచ మెట్రాల జీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహణ ప్రపంచ మెట్రాలజీ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని, ఈ రోజు 14-05-2025 న అనంతపురం జిల్లా బంగారు దుకాణాల అసోసియేషన్ వారితో లీగల్ మెట్రాలజీ శాఖ, అనంతపురం వారి ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బంగారు వ్యాపారులు, సాధారణ ప్రజలు భాగస్వామ్యమయ్యారు. బంగారు కొనుగోలు విషయంలో జరుగుతున్న మోసాలు, వాటిపై చట్టపరమైన చర్యలు, వినియోగదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విస్తృతంగా తెలియజేయబడింది. అలాగే బంగారు వ్యాపారస్తులు తూనికలు కొలతలా విషయంలో పాటించవలసిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. సదస్సులో భాగంగా వ్యాపారస్తులకు అవగాహన కల్పించేందు కు పాంప్లెట్‌లు పంపిణీ చేయబడి, తగిన నిబంధనలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల్లో చట్టపరమైన అవగాహనను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. సదస్సులో పి. సుధాకర్, అసిస్టెంట్ కంట్రోలర్, వై.జి. శంకర్, ఇన్స్పెక్టర్, యం.మహమ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్, పి. శ్రీనివాసులు, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ వినియోగదారుల సంఘ అభ్యర్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు





### తెదేపా మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో సంబరాలు
### ముస్లిం మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, నియోజకవర్గ అభివృద్ధికి మరింత సేవ చేసే అవకాశాన్ని దేవుడు ఆయనకు ప్రసాదించాలని తెదేపా మైనార్టీ విభాగం నాయకులు ఆకాంక్షించారు. బుధవారం పట్టణములోని హజరత్ బీబీ జైనబ్బీ అమ్మవారి దర్గా ఆవరణంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలను పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఘనంగా నిర్వహించారు. పయ్యావుల కేశవ్ 60వ జన్మదినోత్సవం సందర్భంగా 60 కిలోల కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ చేతుల మీదుగా ముస్లిం మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన పార్టీ మైనార్టీ విభాగం నాయకులు, కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎంతో కీలకమైన, క్లిష్టమైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేకమైన దృష్టిని సారించి ఇటు ప్రజలకు, అటు పార్టీ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన వంతు సేవలందిస్తున్నారని కొనియాడారు. ఆర్థిక మంత్రి కేశవ్ రాష్ట్రానికి, నియోజ కవర్గానికి మరింత మెరుగైన సేవలందించేలా దేవుడు ఆయనకు సంపూర్ణమైన ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖతీబ్ సాహెబ్ లు, పట్టణ మదర్స గురువులు, మజీద్ కు సంబంధించి ఇమామ్, ముతవల్లీలు, తెదేపా మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారం వరి గడ్డి వేలంపాటలో పాల్గొనదలచిన వారు సంప్రదించండి
### ఏడిఏ నారాయణ నాయక్



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలోని 72.5 ఎకనములు సంబంధించిన 2024.25 చెందిన వరిగడ్డిని బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ వరి విత్తన ఉత్పత్తి కేంద్రం ఏ డి ఏ నారాయణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ నారాయణ నాయక్ మాట్లాడుతూ మే 20వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు కనేకల్ వరి విత్తన ఉత్పత్తి కేంద్రం ఆవరణలో వరిగడ్డి వేలంపాట నిర్వహిస్తున్నామని అన్నారు ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు అసిస్టెంట్ డైరెక్టర్ ఫారం ఎస్ఎస్ఎంఎఫ్ సేల్ ప్రొసీడ్ వారి పేరు మీద ధారావత్ సొమ్ముగా లక్ష రూపాయలు బ్యాంకు నుండి డిడి సమర్పించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. వేలం పాట ప్రారంభమైన తర్వాత ఎటువంటి సంప్రదింపులు పాటించిన వారిని అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. వేలం పాట కాయం అయిన వెంటనే ధారావత్ డబ్బు మినహాయించి మిగిలిన డబ్బును నగదు రూపంలో గానీ డిడి రూపంలో గానీ చెల్లించాలన్నారు. నిబంధనలు అతిక్రమించినచో వేలంపాట హక్కులను రద్దు చేసి దారావత్ సొమ్ము కూడా తిరిగి వాపసు ఇవ్వము అన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనదల్చిన వారు ఈ నెల 20వ తారీకు వ్యవసాయ వరి విత్తన ఉత్పత్తి కేంద్రం నందు లక్ష రూపాయలు దారావతు డబ్బులు డిడి రూపంలో మాత్రమే అందించాలన్నారు.

# కదిరిలో మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు

### జిల్లాల నుండి పాల్గొన్న బాడీ బిల్డర్లు
### ముఖ్యఅతిథిగా హాజరైన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం మిస్టర్ ఆంధ్రా క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అన్ని జిల్లాల నుండి అధిక సంఖ్య లో బాడీ బిల్డర్లు పాల్గొన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన బాడీ బిల్డర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి ప్రాంతం లో మొట్ట మొదటి సారిగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ బాడీ బిల్డింగ్ పోటీలు ఈ ప్రాంతానికి తీసుకురా వాలని అదేవిధంగా ప్రజలు ఆరోగ్యపట్ల ముగ్గు చూపాలని పిలుపునిచ్చారు. కదిరి చుట్టుపక్కల రాష్ట్రమతులు ఉన్న యువకులకు ఈ ఆరోగ్య పట్ల ఆలోచన వచ్చే విధంగా చేయాలని ఆలోచన తోనే నిర్వహించడం జరిగిందని అన్నారు. కదిరి లోటస్ నిర్వా హకులు రమేష్ నాయక్ రాష్ట్రంలో జరుగుతున్న పోటీలు, దేశంలో జరుగుతున్న ఈ బాడీ బిల్డింగ్ పోటీలకు హాజరై దానిపైన అవగాహన తెచ్చుకొని ఇలాంటి పోటీ కార్యక్రమాలు మనకు అదే ప్రాంతంలో కూడా చేద్దాము అదేవిధంగా ఆరోగ్యం పట్ల ప్రజల్లో ఒక విద్య కొద్ది వరకు అవగాహన తీసుకొ చ్చేందుకు దానికి నేను కూడా సరే అని చెప్పడం జరిగింది. ఇంత పెద్ద ప్రోగ్రాం చేయడం పట్ల రమేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐబీబీ ఎఫ్ ( ఇండియన్ బాడీ బాడీ బిల్డర్స్ అసోసియేషన్) ద్వారా రాష్ట్ర అసోసియేషన్ ద్వారా అనుమతి కోరి కదిరి ప్రాంతానికి ఈ అవకాశం కలిగించా లని ఐబీపీఎఫ్ అధ్యక్షులు స్వామి రమేష్, శ్రీనివాసరాజు కోరడంతో ఈ అవకాశం వచ్చింద న్నారు. అదేవిధంగా అవకాశం ఇచ్చిన విషయాన్ని స్థానిక కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వివరించడం జరిగింది న్నారు. ఎమ్మెల్యే కంది కుంట తదనంతరం చేద్దామ నడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ పోటీలు 50 –55కేజీల నుండి 55 కేజీల మధ్య మొదటి నా కేటగిరి భాగంగా 85– 90 కేటగిరీల వరకు బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది . అనంతరం మెన్స్ ఫిజిక్ 165 సెంటీమీటర్ల పొడవు పైగల వారు 165 సెంటీమీటర్ల కింద వేరు చేసుకుని రెండు విభాగాలుగా చేసి పోటీలు నిర్వహిం చడం జరిగింది . ఈ భాగాల కింద మొదటి ఐదు మందిని ఎన్నుకొని వారికి ట్రోఫీ మెమెంటోస్ నగదు బహుమతితో పాటు పాల్గొన్న వారికి మెరిట్ పత్రాలను అందించ డం జరిగింది. అనంతరం 11 కేటగిరీలు జరిగిన ఈ పోటీల్లో మొదటి స్థానం ప్రతి క్యాటగిరిలో వారిని తీసుకొని మరొకసారి ఆ 11 మంది మధ్య ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ ఎన్నుకోవడానికి పోటీ నిర్వహించడం జరిగింది అనంతరం వారిలో మొదట ఇద్దరిని విజేతలుగా తీసుకోవడం జరిగింది ఓపెన్ బాడీ బిల్డింగ్ మొదటి స్థానం చంపిన ఛాంపియన్గా సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన శివాజీ వ్యక్తి విజేతలుగా నిలిచారు. మొదటి స్థానంలో విజయం పొందిన విజయ్ కి 50 వేల రూపాయలు బహుమతి ట్రోఫీతో పాటు మెడల్స్ అందించడం జరిగింది . రెండవ స్థానంలో విజయం పొందిన పోటీదారుడికి పదివేల బహుమతి ఇవ్వడం జరిగింది . అనంతరం వచ్చిన బాడీ బిల్డర్ లో నుండి ఎవరైతే మంచి ఫోజులు ఇచ్చిన వారికి మొదటి ప్లేస్ ని తీసుకొని 15000 బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ పోటీలను తిలకించ దానికి రాష్ట్ర నలు వైపుల నుండి అదేవిధంగా కదిరి నియోజకవర్గ ప్రజలు భారీ మొత్తంలో వచ్చి వీక్షించి ఆనందించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ



గుంతకల్లు, అర్బన్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంథాలయాల లో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా అనంత పురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయం నందు కూడా ఘనంగా నివ్వహించబ డుచున్నవి. బుధవారం గుంతకల్లు గ్రంథాలయాధికారి పి కమ్మన్న వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమములో భాగంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలకు సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీధరన్‌చే చిత్రలేఖనము నందు మెలకువలు నేర్పించడమైనది. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గంగరాజుచే పిల్లలకు చక్కని పాటలు పాడించి అలరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మతి రమ మాట్లాడుతూ పౌర గ్రంథాలయ సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ వేసవి శిక్షణ శిభిరాలను పిల్లలు ఉపయోగించుకొని విజ్ఞానము పెంచుకోవాలని కోరారు. సెలవుల తీరిక సమయముల్లో పిల్లలు గ్రంధాలయాన్ని సందర్శించే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు గ్రంధాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంధాలయాధికారిణి, సిబ్బంది సి రాము పాఠకులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి రాజకీయ గ్రహణం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలం లో కూటమి పక్షాల మధ్య నెలకొన్న అనైక్యత, ఆధిపత్య ధోరణి కారణంగా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం మంజూరు చేస్తున్న పనులు, పథకాలు, నిధులు ప్రజలకు అందక మునిగిపోయి వెనుకకు వెళ్లే పరిస్థితి నెలకొంది. మండలానికి మంజూరైన పనులు నాయకుల ఒత్తిడి కారణంగా చేపట్టలేక తమ ఉన్నతాధికారులకు సమాధానాలు చెప్పలేక అధికారులు నలిగిపోతున్నారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందగా ప్రజలు దిక్కుతోచని స్థితిలో మిన్నకుండిపోతున్నారు. మండలానికి ఏదైనా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మంజూరైన వాటిని తమ వారికి కేటాయించాలని కూటమి నాయకులు పట్టు పట్టడంతో వాటిని ఎవరికీ కేటాయించాలో తెలియని పరిస్థితిలో అధికారులు ఒత్తిడికి గురవుతున్నారు. రెండు నెలల క్రితం స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా మండలానికి 21 లక్షల రూపాయల వ్యయం తో స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థుల సౌకర్యార్థం రెండు, వెలుగు కార్యాల యానికి ఒకటి, మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి ఒకటి, వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయానికి ఒకటి, రెండు రైతు భరోసా కేంద్రాలకు ఒక్కొక్కటి మూడు లక్షల రూపాయల వ్యయంతో మరు గుదొడ్ల నిర్మాణానికి అనుమతులు నిధులు మంజూరు అయ్యాయి. వాటి నిర్మాణ పనులు తమ వారికి కేటాయించాలంటూ కూటమి నాయకులు ఒత్తిడి తేవడంతో అధికారులు దిక్కుతోచని స్థితిలో పనులు ప్రారంభించని పరిస్థితిలో పడ్డారు. విద్యార్థులకు, అధికారులకు, కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు మంజూరు కాగా వాటిని ప్రారంభించలేక పోవడంతో నిధులు వెనుకకు వెళ్లే పరిస్థితి నెలకొంది..కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న రీతిలో అధికారులు మంజూరైన పనులను చేయలేక కూటమి నాయకులు సర్ది చెప్పలేక, తమ ఉన్నతాధికారులకు సమాధానం చెప్పలేక సంబంధిత శాఖ అధికారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి పక్షాలు కొలువు తీరడంతో అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా మండలం అభివృద్ధి సాధిస్తుం దని ఆశపడగా కూటమి నాయకుల విధానాల ద్వారా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని, ఇప్పటి కైనా కూటమి నాయకుల సమన్వయపరిచి మండలానికి మంజూరైన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా, అభివృద్ధి పనులు జరిగేలా కూటమి నాయకులు సమన్వయ పరిచే పార్టీల అగ్ర నాయకులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కూటమి నాయకులు విధానాల కారణంగా మంజూరైన పథకాలు పనులు మండలం లో చేపట్టలేని పరిస్థితి నెలకొందని వారన్నారు.

## మెడికల్ కళాశాలలో మెస్ బిల్లుల లొల్లి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆమె అకౌంట్ కు ఇంత పెద్ద మొత్తంలో లావాదేవీలు చేయడం పట్ల ఉన్నతాధికారి వ్యవహారం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని ప్రధాన విభాగాలుగా వ్యవహరిస్తున్న వారిని కాదని ఆమెకు పెత్తనం కట్టబెట్టడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఆమె ఆ మొత్తాన్ని హాంఫట్ చేసి ఉంటే ఆ డబ్బులు ఎవరు చెల్లిస్తారనేది పూర్తిగా ప్రశ్నార్థకంగా మారింది.

### ఈ వ్యవహారంలో అనేక అనుమానాలు

ఈ వ్యవహారం గత పది రోజుల నుంచి పెద్ద ఎత్తున దుమారం రేపిన నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చెందిన ఉన్నతాధికారి తూతూ మంత్రంగా ఓ కమిటీని వేశారు. ఆ కమిటీ తాము ఈ వ్యవహారంలో తల దూర్చలేము మహాప్రభువు అంటూ తప్పుకున్నారు. దీంతో మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించే క్రమంలో భాగంగా నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు బయటికి వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంలో కీలకమైన ఉన్నతాధికారి ప్రమేయంతోనే ఈ కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం జరిగిందంటూ




దీంతో తమకు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని దీంతో తాము తప్పుకుంటున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు సదరు ఉన్నతాధికారి వాడిని కూడా బెదిరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనపై కమిటీ సభ్యులు నిజానిజాలు నిగ్గు తేల్చడం ద్వారా తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ఇందులో సంబంధిత మంత్రి శాఖకు సంబంధించిన ఉన్నతాధికారికి కూడా తాను ముడుపులు అందించానని తనకు ఎలాంటి ఇబ్బంది లేదంటూ వారి ముందు వారినే బెదిరించే ధోరణితో వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ వ్యవహారం తనకెందుకు అంటూ వారు తప్పుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల ఆకలి కేకలతో చెలగాటమాడుతున్న ఈ మొత్తం వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన సంబంధిత సిబ్బంది ఉద్యోగులు ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మీటర్లను వెంటనే అందించాలి

### ఎస్సీ ఎస్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బాల పెద్దన్న



**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం నగర పరిధిలోని భీమ్రావు అంబేద్కర్ కాలనీకి ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వెంటనే మీటర్లను అందించాలని కోరుతూ బుధవారం నగరంలోని విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న మాట్లాడుతూ భీమ్రావు అంబేద్కర్ కాలనీకి సంబంధించి నాలుగు నెలల క్రితమే మీటర్ల కోసం ఒక్కొక్కరితో 3500 కట్టించుకున్నారని కానీ ఇప్పటివరకు మీటర్లను అందించడంలో విద్యుత్ శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. నిమిషానికి సంబంధించి హైకోర్టును ఆశ్రయిస్తే ఇటీవల హైకోర్టు wp5507/2025 ఉత్తర్వుల ద్వారా తమకు మీటర్లను కేటాయించమని సూచించింది అన్నారు. కానీ ఇప్పటివరకు విద్యుత్ శాఖ అధికారులు భీమ్రావు అంబేద్కర్ కాలనీకి మీటర్లను అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది పూర్తిగా హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడమేనని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విద్యుత్ శాఖ అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అందించేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

కల్పనకు, అభివృద్ధికి సహకారం ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు జాయ్ లూకాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్, రిబిన్ తో కలసి అభివృద్ధి పనులపై చర్చించారు. తమ కంపెనీ ద్వారా పుట్టపర్తి పర్యాటక రంగ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తామని ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. జాయ్ లూకాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహుకరించి వారిని శాలువాతో సత్కరించారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

మంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. సభ ప్రాంగణం వద్దగల హై టెన్షన్ టవర్ వద్ద బార్కెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.అండ్.బి అధికారులను, అటువైపు ఎవరిని వెళ్లకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటనపై ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లపై తగు సూచనలు, సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు. తహసీల్దార్ ఓబులేసు, సిఐ వేంకటేశ్వర్లు ఎస్ఐ సురేష్. ఆర్.అండ్.బి అధికారులు, పోలీసు అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఫలితం ఆధారంగా ఎరువుల వినియోగంపై శిక్షణ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సంఘంలోని రైతులకు మట్టి నమూనాల సేకరించడం మరియు భూసార పరీక్షల ఫలితం ఆధారంగా వివిధ పంటలకు ఎరువుల వినియోగంపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో నందు అనంతపురం భూసార పరీక్ష ప్రయోగశాల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి పాల్గొని అనంతరం మాట్లాడుతూ రైతులకు మట్టి నమూనాల సేకరించే పద్ధతి, వాటి ఫలితాల ఆధారంగా వివిధ పంటలకు ఎంత మోతాదులో వాడాల్సిన ఎరువులు తద్వారా రైతులపై పడే ఎరువులపై అనవసర ఖర్చును ఏ విధంగా తగ్గించుకోవచ్చు అని వివరించడం జరిగినది. తదుపరి రైతుల పొలంలో మట్టిని స్వీకరించే పద్ధతిని రైతులకు మరియు వ్యవసాయ శాఖ సిబ్బందికి చూపించడం జరిగినది. అనంతరం ఈ సంవత్సరం రైతుల పొలాల నుండి సేకరించాల్సిన మట్టి నమూనాల పై వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం అయినది. గ్రామం వారిగా నిర్దేశించిన మట్టి నమూనాలను సేకరించి త్వరగా ప్రయోగశాలకు పంపాలని తద్వారా రైతులకు సకాలంలో భూసార పరీక్ష ఫలితాలను రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, రైతులు, సీఈవో పాండురంగ, మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, ఏఈఓ భాగ్యశ్రీ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమ అడ్మిషన్లు అడ్డుకోవాలి

### ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కార్పొరేట్, ప్రవేట్ ఆంగ్ల మాధ్యమ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి అక్రమ అడ్మిషన్లకు తెర తీశారని, విద్యాశాఖ అధికారులు తక్షణమే వాటిని అడ్డుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సంబంధిత వినతి పత్రాన్ని ఏఐఎస్ఎ, పి ఎస్ యు, పి డి ఎస్ యు, పి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్పకు చేశారు. పట్టణంలో ప్రవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమ ప్రవేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. రెన్యువల్ గడు ముగిసినా, షిఫ్టింగ్ అనుమతి లేకున్నా, అక్రమ అడ్మిషన్లను నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బెల్టు, టై, షూ వంటివి అమ్ముతూ అక్రమ సంపాదనే లక్ష్యంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లేదంటే అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్, పి ఎస్ యు జిల్లా కార్యదర్శి భాస్కర్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, పి ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కార్యదర్శి భాస్కర్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఘనంగా ఆర్థిక మంత్రి 60వ జన్మదిన వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్పలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యం నందు ఉరవకొండ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 60వ జన్మదిన వేడుకలు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం టిడిపి నాయకులు ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ మన ఆర్థికమంత్రి ఉన్నతమైన ఆలోచనలతో అభివృద్ధికి బాటలు వేసి రాష్ట్రంలో అట్టడుగున ఉన్న ప్రజలకు మంచి జరగేలా చూస్తున్నారని, అలాంటి మంత్రి సారథ్యంలో మనమందరం పనిచేయడం మన అదృష్టమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మన నియోజకవర్గంలో నియోజవర్గానికి, బెలుగుప్ప మండలానికి అభివృద్ధికి అనేక రకాల నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, జనసేన మండల అధ్యక్షులు సుధీర్, నాయకులు ధనుంజయ రెడ్డి, గోవింద నాయక్, గుండ్లపల్లి దేవప్ప, శివ, ప్రసాద్ నాయక్, అంగడి శ్రీరాములు, పెన్నప్ప, వన్నూరుస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి వృద్ధాశ్రమంలో ఆర్థిక మంత్రి జన్మదిన వేడుకలు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి మరియు మండల మాజీ ఎంపీపీ లింగమ్మ కుమారుడు బెలుగుప్ప తెలుగు యూత్ అధ్యక్షుడు విజయ్ కుమార్, శివకుమార్ బళ్లారి గాంధీనగర్‌లోని సూర్య వృద్ధాశ్రమంలో వృద్ధులు, వికలాంగులతో కలిసి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిండు నూరేళ్లు ఉండాలని దీవించారు.

## దివంగత మురళి నాయక్‌కు తాండ గ్రామ, గ్రామాల్లో శ్రద్ధాంజలి : సీపీఐ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** స్వర్గీయ మురళి నాయక్ కు శ్రద్ధాంజలి ఘటించడానికి ఆటో జాత కార్యక్రమాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నక్కనదొడ్డి తండాలో తాండ గ్రామంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ యుద్ధ కాలాల్లో 14మంది పాకిస్తాన్ సైనికులను మురళి నాయక్ కాల్చి చంపడం జరిగింది. మురళీ నాయక్ తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు అందరూ కూడా కల్లి తండా గ్రామాన్ని కల్లి మురళి నాయక్ తండాగా పేరు మార్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం



జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఎన్ కొట్టాల శాఖ కార్యదర్శి ఉమర్ భాష, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షులు గాజుల ప్రసాద్, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, సీనియర్ కామ్రేడ్ చల్లా నాగేంద్ర, కాసిం, పాల్గొన్నారు.



## కూడేరులో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు..

ఉచిత కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరం, భారీ కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం.

ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి హాజరు..



**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు ఘనంగా తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు, స్థానిక మండలం కూడేరు నందు ఆర్థిక శాఖ మంత్రి జన్మదిన సందర్భంగా భారీ కేకును కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, కూడేరు సర్పంచ్ లలితమ్మ, పాల్గొన్నారు, మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం, అలాగే ఎంపీడీవో కార్యాలయం ఆవరణము నందు రక్తదాన శిబిరం, కలగళ్ల రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన తెలుగుదేశం పార్టీ జండా కట్ట దగ్గర కేక్ కట్ చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పేద ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూఉరవకొండ నియోజకవర్గం ప్రజల ఆశాకిరణం, నాయకులు కార్యకర్తలు తమ గుండెల్లో అభిమానించే ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ అని ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కూడేరు మండలంలో ప్రజలు కార్యకర్తలు గుండెల్లో గూడు కట్టుకొని ఉండే కొండవీటి సింహం లాంటివాడు అని ఆయన జన్మదిన వేడుకలు కూడేరు మండల వ్యాప్తంగా ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని ప్రతి ఒక్క కార్యకర్తలకు నాయకులకు మహిళా కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూడేరు గ్రామం మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి పై జెసి ఫైర్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. ముందుగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్దకు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,కార్యకర్తలు,కౌన్సిలర్లు చేరుకొని పూలమాలలు వేసి బుధవారం ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జేసీ తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గతంలో అధికారం అడ్డం పెట్టుకుని పెద్దారెడ్డి ప్రభుత్వ భూములు కబ్జా చేశారని ఆరోపించారు. సోలార్ ప్లాంట్ కి రైతులు ఇచ్చిన భూములను బలవంతంగా లాక్కున్నారని మండిపడ్డారు. గతంలో నీ భూమిలో అడుగు పెడితే నన్ను ఊరంతా తిప్పుతూ కొడతా అన్నావు. అయితే ఇప్పుడు నీ భూమిలో నా వాళ్లు అడుగు పెట్టారు, నీ భూమి ఫెన్సింగ్ పీకారు, ఇప్పుడు చేతనైతే వచ్చి నన్ను కొట్టు అంటూ పెద్దారెడ్డిపై విరుచుకుపడ్డారు. దేవుని సొమ్ము తిన్నావు, భూములను ఆక్రమించుకున్నావు.ఈరోజుతో నువ్వు తాడిపత్రి వదిలి సంవత్సరం పూర్తి అయిందని ప్రజలు పండగ చేసుకున్నారు అన్నారు. పోలీసులు, మేధావులు గమనించాలని అన్నారు. గతంలో సారా అమ్మిన చరిత్ర నీది" అంటూ పెద్దారెడ్డిపై ప్రభాకర్ రెడ్డి ధ్వజమెత్తారు.

# సైనిక్ స్కూల్ కు అనుమతులు మంజూరు..

**ఇక శ్రీరామ సైనిక్ స్కూల్ గా రూపాంతరం...**

**అనంతలో బ్రోచర్ ఆవిష్కరించిన విద్యాసంస్థల చైర్మన్ తులసి విష్ణు ప్రసాద్, అపుస్మ రాష్ట్ర కోఆర్డినేటర్ పుల్లారెడ్డి**






**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కొల్లూరు మండలం చిలుమూరు శ్రీరామా రూరల్ హైస్కూలు ఇప్పుడు సైనిక్ స్కూలుగా రూపాంతరం చెందినట్లు విద్యాసంస్థల తులసి విష్ణు ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన అనంత పురంలోని అపుస్మ కార్యాలయంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి తో కలిసి ఇందుకు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ తులసి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సైనిక్ స్కూల్స్ సొసైటీ నుంచి అనుమ తులు లభించాయి. 2025-26 విద్యాసంవత్సరం నుంచి సైనిక్ స్కూల్ కార్యకలాపాలు ప్రారంభి స్తున్నట్టు వెల్లడించారు. భారతదేశం లో మొత్తం 33 సైనిక్ స్కూల్స్ పనిచే స్తుండగా, మన రాష్ట్రంలో కోరుకొండ, కలిగిరిలో నడుస్తున్నాయని గుర్తుచేశారు. వీటితోపాటు ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వం తొలి దశలో 42 సైనిక్ స్కూల్స్, ఇప్పుడు మరో 33 సైనిక్ స్కూల్స్‌కు భారత రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యం లోని సైనిక్ స్కూల్స్ సొసైటీ అనుమతిని వ్వగా, అందులో గుంటూరు జిల్లా నుంచి 76 ఏళ్లుగా నడుస్తున్న శ్రీరామా రూరల్ హైస్కూలు ఒకటి కావటం గర్వకారణమన్నారు. అందుబాటులోకి వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ 1987 లో కంప్యూటర్ లాబ్, 2020 నుంచి సీబీ ఎస్ఈ, అటల్ టింకరింగ్ ల్యాబ్తో రోబోట్రిక్స్, డ్రోన్స్, త్రీడీ ప్రింటింగ్, స్క్రాచ్ కోడింగ్లో విద్యార్థులకు శిక్షణనిస్తున్నామని గుర్తుచేశారు. అపుస్మ రాష్ట్ర కోఆర్డినేటర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ విద్యతోపాటు దేశానికి అవసరమైన భావి భారత పౌరులను తీర్చిదిద్దే దిశగా ఈ సైనిక్ స్కూల్ పనిచేస్తుందని చెప్పారు.

## రథోత్సవం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టండి

### డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస మౌలిక వసతులు కల్పించి, ఉత్సవాలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని నియోజకవర్గం ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, అర్బన్ సీఐ మహానంది, ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈవో సాకే రమేష్ బాబు మిగిలిన అన్ని శాఖల అధికారులతో మే 17వ తేదీన జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం ఏర్పాట్ల నిర్వాహన పట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ సంబంధిత అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని వేలాదిగా భక్తులు తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు సమన్వయంతో తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.

తాగునీటి వసతి, పారిశుద్ధ్యం, పార్కింగ్ వసతి, చలువ పందిళ్ల ఏర్పాట్లు, ఉచిత వైద్య శిబిరం తదితర వసతులు కల్పించాలని తెలిపారు. క్షేత్రము కింద ఆలయం చుట్టూ పురవీధుల వెంబడి బిటి రోడ్డు అందుబాటులో ఉన్నందున స్వామివారి రథం సజావుగా జరిగేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారుల ముందస్తు పర్యవేక్షణ అవసరమని చెప్పారు. పోలీసులు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాల్లో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాదం, విద్యుత్ ప్రమాద ఘటనాల నివారణకు అగ్నిమాపక వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. వేలాదిగా తరలివచ్చే భక్త జనం నుంచి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వామి దర్శనార్థం ఆలయం వద్ద బారికెట్ల నిర్వహణ, క్యూలైన్ల ఏర్పాట్లకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆలయ ఈవో సాకే రమేష్ బాబుకు తెలిపారు. పెన్నహోబిలం బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు చోటు చేసుకోకుండా సజావుగా జరిపించే బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ అధికారులందరికీ మరోసారి సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ ఐజయ్య, పంచాయతీరాజ్ జేఈఈ రవీంద్ర, అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తి, ఆర్టీసీ డిపో మేనేజర్ హంపయ్య, ఎస్ టి ఓ రమణమ్మ, వైద్యాధికారులు డాక్టర్ అనికేత్, డాక్టర్ వెంకటేష్ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియాభి, దేవాలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం

### రూ.5 లక్షలు ప్రమాద బీమా పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రతి కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుం దని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి లోని చుక్కలూరు గ్రామా నికి చెందిన నడిపయ్య గారి నారాయణమ్మ ఇటవలి కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన కార్యాలయంలో బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా రూ.5 లక్షలు మంజూరు అయినా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ప్రమాద బీమా కుటుంబంలో పెద్ద దిక్కు ఉన్న వారికి మాత్రమే వర్తించదని అన్నారు. సమస్యల దృష్టిలో ఉంచుకొని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రతి కుటుంబానికి అండగా నిలవాలని ప్రతి ఒక్కరికి బీమా వర్తించాలని కూటమి ప్రభుత్వంతో ఆశయంగా నిలిచారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి,ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డికి మృతురాలి నారాయణమ్మ కుమారులు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు.



## అరవకూరులో అట్టహాసంగా మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు

### టిడిపి గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు, మండల నాయకులు పుట్ట నరేష్.

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం అరవకూరు గ్రామంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ జన్మదిన వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. అరకూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బందీ శ్రీరాములు, మండల టిడిపి నాయకులు పుట్టా నరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అరవకూరు గ్రామ ప్రజలు ఉరవకొండ నియోజకవర్గం ప్రజల ఆశాజ్యోతి మంత్రి పయ్యావుల కేశవ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు పుట్ట నరేష్ మాట్లాడుతూ... ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేదలకు సేవ చేయడం దైవకార్యం

**– నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, మహిళా డిఎస్పి మహబూబ్ బాషా**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పేదలకు సేవ చేయడం దైవకార్యంతో సమానమని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్ బాషా స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని ఖాజా నగర్ లో గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద కుటుంబాల ఇళ్లలో వివాహానికి సంబంధించి వారి చేతులను మీదుగా సరుకులను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఇతరులకు సేవ చేయడం ఎంతో గొప్ప కార్యము అనే భావనతో కోవిడ్ లో కూడా గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేసి వారికి అండగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా పేద కుటుంబాలలో వారి కుటుంబ సభ్యులు మృతి చెందిన సంఘటనలో కూడా వీరే దగ్గరుండి వారి అంత్యక్రియలను నిర్వహించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా పేద కుటుంబాల శుభకార్యానికి సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇసాక్ మదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట మధు, భాస్కర్ రెడ్డి, కాకర్ల శీన, గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ అధ్యక్షులు జిలాన్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన మైనార్టీ విద్యార్థులకు పురస్కారాలు..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఐ ఎం ఎ వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబ్ భాష ఆధ్వర్యంలో 2024-2025సం న జరిగిన పరీక్షలలోఅత్యుత్తమ ప్రతిభ చాటిన మైనార్టీ విద్యార్థుల కుచేయూత నిచ్చి ప్రోత్సహించెం దుకు ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో పదవ తరగతి లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్. స్థానిక శాసనసభ్యులు. పార్లమెంట్ సభ్యుల చేతులమీదుగా త్వరలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది త్వరలో కార్యక్రమ నిర్వహన తేదీ. వేదిక ను మీడియా సమక్షంలో వివరాలు తెలుపడం జరుగుతుందని. సంయుక్త జిల్లాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వివరాలకోసం 9985590543.ను సంప్రదించాలని. సలహా దారుడు మానవ హక్కుల జాకీర్ హుస్సేన్. కొర్ కమిటీ నాయకులు టిప్పు సుల్తాన్ అభిమానసంఘం అధ్యక్షులు జాకీర్. అమ్మ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ ముక్తియార్. ఇసాక్. బాబా ఇమ్రాన్ ఈ కార్యక్రమం లో పాల్గొని విద్యార్థుల కు పిలుపు నిచ్చారు.

## జిల్లాలో విజిబుల్ పోలీసింగ్..

**– రోడ్డు సేఫ్టీ నిబంధనలపై అవగాహన.. – ఉల్లంఘనలపై చర్యలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... రోడ్డు సేఫ్టీ చర్యలులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు %ు% సిబ్బంది విజిబుల్ పోలిసింగ్ నిర్వహించారు. వాహనదారులు, ట్రాన్స్‌పోర్ట్ వాహన డ్రైవర్లు మరియు ఇతర వాహనచోదకులకు రోడ్డు భద్రత నియమాలు పాటించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. వారిని చైతన్య పరుస్తూ అవగాహన చేయడంతో పాటు ట్రాఫిక్ నియమాలు అతిక్రమించిన వాహనదారులకు చట్ట ప్రకారం జరిమానాలు విధించారు.



# టిడిపిలోకి గాండ్లపెంట ఇన్చార్జ్ ఎంపీపీ

**– కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**– 19న గాండ్లపెంట మండల అధ్యక్షుడు ఎంపిక**

కదిరి, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండల వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది. గాండ్లపెంట ఇంచార్జ్ ఎంపీపీ గంగోజమ్మ బుధవారం వైసీపీని వీడి కదిరి పట్టణంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన గంగోజ మ్మకు ఎమ్మెల్యే కందికుంట టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈనెల 19న గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక జరగ నుంది. మొత్తం ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండగా టిడిపి కి నలుగురు వైసీపీకి ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. గతంలో కోరం లేకపోవడంతో ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. టిడిపి కి పూర్తిస్థాయిలో మెజార్టీ ఉండడంతో గాండ్లపెంట ఎంపీపీ టీడీపీ ఖాతాలో పడనున్నది. మండల అధ్యక్ష పదవి దక్కించుకుంటాం ఎమ్మెల్యే కందికుంట అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జరిగే ఎంపీపీ టీడీపీ అభ్యర్థిగా సోమశేఖర్ రెడ్డిని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గాండ్లపెంట ఇంచార్జ్ ఎంపీపీ గంగోజమ్మ టిడిపిలోకి



చేరిందన్నారు. తమపై విశ్వాసంతో పార్టీ లోకి చేరిన ఇంచార్జ్ ఎంపీపీకి సముచిత మైన స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. టిడిపి పార్టీ మండల అధ్యక్ష పదవిని కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు. సమావేశంలో గాండ్లపెంట మండలం టిడిపి నాయకులు అప్పిరెడ్డి వెంకట్రామిరెడ్డి, నాయకులు, కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ దుకాణదారులతో జిల్లా డ్రగ్స్ అధికారుల సమావేశం

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని ఆర్య వైశ్య సంఘము ఫంక్షన్ హాల్ లో మెడికల్ షాప్ మరియు తాడిపత్రి డివిజన్ రిటైల్ హోల్ సేల్ యాజమాన్యంతో అనంతపురం ఔషాద నియంత్రణ పరిపాలన రమేష్ రెడ్డి ఏడి , ఔషాద నియంత్రణ అధికారి -1 హనుమన్న, ఈగల్ సేల్ ఆర్ఎస్ ఐ హనుమంత్ మెడికల్ షాప్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి డివిజన్ లో ఉన్న మెడికల్ షాపు యాజమా నూలు అందరు హాజరయ్యారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం యాంటీబయోటిక్స్ నార్కోటిక్స్ డ్రగ్స్ వీటిని నివారించాలనే ధ్యేయంగా ఈ సమావేశాన్ని నిర్వహించమన్నారు.అలాగే చాలా మందుల దుకాణాలు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం జరుగుతుందని ఇక మీదట అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఆర్.ఎం.పి లు రాసే మందులు చెల్లుబాటు కావని వారు కేవలం ప్రథమ చికిత్స కేంద్రానికి మాత్రమే పరిమితం అని వారు ప్రెస్క్రిప్షన్ తో రాసే ఏ మందులు కూడా దుకాణదారులు ఇవ్వకండని ఔషధా నియంత్రణ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న తెలియజేశారు.వీరితోపాటు సింథటిక్ డ్రగ్స్ పైన



అలాగే గంజాయి నియంత్రణ పైన ఆర్ఎస్ఐ హనుమంతు మెడికల్ షాప్ యజమానులకు సూచనలు తెలియజేశారు. ఐజి ఆకే రవికృష్ణ, ఎస్పీకే . నాగేష్ బాబు ఆదేశాల మేరకు తాడిపత్రి పట్టణంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఉచిత టోల్ ఫ్రీ 1972 నెంబర్ కు కాల్ చేసి గంజాయి, ఎన్ఆర్ఎక్స్ ప్రెస్క్రిప్షన్ కు ఎవరు కూడా మందులు ఇవ్వకూడదని ఏవైనా ఫిర్యాదులు మాకు తెలియజేసిన సమాచారాన్ని గొప్యంగా ఉంచుతామ న్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తాడిపత్రి డివిజన్లో ఉన్న మందుల షాపు దుకాణాలందరూ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ

**– వాహనదారుల సౌకర్యార్థం ఎల్ఈడి లైట్లు ఏర్పాటు – కక్కలపల్లి క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి పీవీ కేకే కళాశాల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలకు ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీ కార్యదర్శి యు. హిదయాతుల్లా తెలిపారు. బుధవారం పంచాయతీలో విద్యుత్ స్తంభాలకు ఎల్ ఈ డి లైట్ల ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హై మాట్లాడుతూ అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రుద్రంపేట పంచాయతీ బైపాస్ నుంచి పి వి కే కళాశాల, రుద్రంపేట పరిధి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పోల్స్ కు ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రుద్రంపేట బైపాస్ నుంచి పీవీకే కళాశాల, పంచాయతీ పరిధి రోడ్డుకు ఇరువైపులా దాదాపు 100 విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగరం నుంచి



రుద్రంపేట మెయిన్ రోడ్డు ద్వారా వివిధ గ్రామాలకు పోయే, వచ్చే వాహనదారులు రాత్రి సమయంలో ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా , రోడ్డు ప్రమా దాలు చర్యలు తీసుకొని వాహన దారుల భద్రత కోసం రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బల్బులు ఏర్పాటు చేస్తున్నడంతో, స్థానిక ప్రజలు, వివిధ గ్రామాలకు వెళ్లే వాహనదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి, పంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పుస్తకం – మన నేస్తం

తాడిపత్రి మేజర్ న్యూస్ : పుస్తకం మన నేస్తం అని విద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి,బి. వెంకట రమణయ్య తెలిపారు.

తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం సందర్భంగా బుధవారం కథలు చెప్పించడం, పుస్తక పఠనం, పద్యాలు, డ్రాయింగ్ ఈ కార్యక్రమాలు నేర్పించడం జరిగిందని గ్రంథాలయ అధికారి రవికుమార్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలని తెలియజేశారు, ఈ



కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

**-ఆలయ ఈవో వెంకటేశులు, అడ హక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్**



**ధర్మవరం,/ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు మే నెల 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా ఉభయ దాతలు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, భక్తాదులు, పట్టణ ప్రజల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజున ఉదయం పుష్పయాగం, సాయంత్రం సయనోత్సవం కార్యక్రమాన్ని ఆలయ ఆవరణములో వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్లు నిర్వహిం చారు. పలు రకాల పూలలతో ఉత్సవ విగ్రహాలకు పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి 11వ సేవా కార్యక్రమంలో సయినోత్సవం కార్యక్రమానికి ఉభయ దాతలుగా అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ తోపాటు పద్మశాలి సంఘం వారిచే అమ్మవారికి చీర సారె పసుపు కుంకుమ సమర్పించారు. అదేవిధంగా పుష్పయాగమునకు ఉభయ దాతలుగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పోరాళ్ళ పుల్లయ్య, పద్మావతి పుండరీకాక్ష వారి శిష్య బృందం వారు నిర్వహించారు. తదుపరి ఉభయ దాతలను చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాహిత పాలనకు మార్గదర్శకుడు శంభాజీ మహారాజ్

**కార్యదర్శి గంగాధర్, జుజారు నాగరాజు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజాహిత పాలనకు మార్గదర్శకుడు శంభాజీ మహారాజ్ అని చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ అధ్యక్షుడు హరి, కార్యదర్శులు గంగాధర్, జూజారు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబానీ భవాని ఆలయంలో ఘనంగా శంభాజీ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తొలుత పేరిటన అంబా భవాని కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మరాఠా రాజ్యానికి 9 సంవత్సరాలు చత్రపతిగా పరిపాలించాడని తెలిపారు. ఆయన వారసత్వాన్ని గౌరవించడానికి ఊరేగింపులు, మతపరమైన సమావేశాలు సాంస్కృతిక కార్యక్రమాలు దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు. హైందవ ధర్మ పరిరక్షణ, పరమత సహనం, వెన్ను చూపని వీరత్వం, శౌర్య పరాక్రమాలకు ఎదురులేని మహనీయుడు శంభాజీ మహారాజ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెద్ద వెంకటేష్, సరోదేభుజంగరావు, కామలే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి ధర్నాని జయప్రదం చేయండి

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 15వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు విజయవాడ నగరంలో మంగళగిరి సమీపంలో ఆత్మకూరు విద్యా భవన్ వద్ద నిరసన, ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునఃవ్యవస్థీకరణ ప్రక్రియతో పాటు రోజుకో ఆలోచనతో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి శుక్రవారం గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోవడం లేదు అని మండిపడ్డారు. ఉపాధ్యాయుల్లో చెలరేగుతున్న ఆందోళన నేపథ్యంలో పాఠశాల పునః వ్యవస్థీకరణ, ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల సమస్యలపై ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పోరాటం తప్ప మరొక మార్గం లేదని వారు స్పష్టం చేశారు. కావున ఈ నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీసం ఈ నిరసన కార్యక్రమం ద్వారా అయినా ప్రభుత్వం స్పందించి వెంటనే ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పిఎస్‌యూ జాతీయ కమిటీ సభ్యుడిగా మంజుల నరేంద్ర ఎన్నిక




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేస్తున్న మంజుల నరేంద్రకు జాతీయ కార్యదర్శివర్గంలో జాతీయ కమిటీ సభ్యుడిగా తీసుకోవడం జరిగిందని వారు ప్రకటన ద్వారా తెలిపారు. కేరళ రాష్ట్ర రాజధాని త్రివేండ్రంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం నాలుగో జాతీయ మహాసభలో మే 10, 11వ తేదీలలో ఘనంగా జరిగాయి. ఈ మహా సభలో జాతీయ కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగిందని తెలి పారు. జాతీయ కార్యదర్శి వర్గం కమిటీలో ఎనిమిది మంది సభ్య లలో నాకు అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు మహమ్మద్ షఫిఉల్లా, కార్యదర్శి బలరాం సంజీవ్ కి ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్నా విద్యారంగా సమస్యలు అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం కోసం రాజిలేని పోరాటం చేస్తానని తెలిపారు.

## నిరుద్యోగ యువతకు స్వర్ణావకాశం

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రూడ్ సెట్ సంస్థ ఆధ్వర్యంలో మే నెల 15వ తేదీ నుండి జూన్ నెల 13వ తేదీవరకు 30 రోజుల పాటు పురుషుల కోసం సెల్‌ఫోన్ రిపేరీ లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిం చనున్నట్లు సంస్థ డైరెక్టర్ విజయ లక్ష్మి, ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శిక్షణ స్థలం ఆకుతోటపల్లి లో నిర్వహించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు అనంతపురం జిల్లా 94925 83484 సెల్ఫోన్లో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ శిక్షణకు 18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన, ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులు అర్హులు అని తెలిపారు. దరఖాస్తుదారులు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ కలిగి ఉండాలి అని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కూడా కల్పించబడతాయి అని తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని ధర్మవరం గ్రామీణ నిరుద్యోగ యువత పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా యువతకు స్వయం ఉపాధి సాధించే మార్గం ఏర్పడుతుంది అని తెలిపారు. కావున, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తు వెలుగులు వెలిగించుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కొరకు 94925 83484 ఈ నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

# పందులను ఇంటి వద్దనే పెంచుకోవాలి

**-పందుల యజమానులతో మున్సిపల్ కమిషనర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో పందుల వీదుల్లో తిరగకుండా యజమానులు వారి పందులను ఇంటి వద్దనే పెంచుకోవాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశపుభవనంలో పం దుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పట్టణంలో చాలా ప్రాంతాలలో పందులు అధికంగా తిరుగుతున్నాయని వాటి వల్ల ఇబ్బంది పడుతున్నట్టు ప్రజల నుంచి పిర్యాదు వచ్చింది. కావు వారం రోజులు గడువు ఇస్తున్నామని, ఆ తర్వాత నేను పందులు కనిపిస్తే చర్యలు జరుగుతాయి. ఇది వరకే సూచించిన విదంగా స్థలాలకు పందులను తరలించాలని స్థలాలకు బాడుగను నిర్ణయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్సన్, కేశవ పాల్గొన్నారు.

## వైభోపేతంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

**-పూజలు చేయిస్తున్న జనసేన నేత చిలకంమధుసూదన్ రెడ్డి.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కేశవనగర్‌లో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహా కుంభకోణం భాభిషేక మహోత్సవాన్ని గురువుస్వాములు విజయకుమార్, జయప్రకాశ్లు వైభోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున మహాగణపతి, సుబ్రమణేశ్వరస్వామి, వెంకటేశ్వరస్వామి, మహాలక్ష్మీ, నవరత్నలింగ నవగ్రహమూర్తుల సహిత హరిహరపుత్ర అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్టను అం గరంగవైభవం టీటీడీ దేవస్థాన ఆగమ సలహాదారులు పరదరాజ్యస్వామి విజయస్వామి శిష్యబృందం నిర్వహించారు. అదేవిధంగా హెూమాలు, యజ్ఞాలు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదరిచిలకం మధుసూదన్ రెడ్డి అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాల దారులు, భక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## గంగపూజతో మొదలైన దుర్గమ్మ జాతర..



**భక్తిశ్రద్ధలతో హెూమం...**

**రామగిరి మేజర్ న్యూస్:** ఎంతో ప్రతిష్టాత్మకంగా వైభవంగా నిర్వహిస్తున్న నసనకోట వెంకటాపురం గంగంపల్లి మూడు గ్రామాల దుర్గమ్మ జాతర మొదటి రోజు గంగపూజతో మొదలైంది. నసనకోట నుంచి ముత్యాలమ్మ ,దుర్గమ్మ కు పాల కావిడితో ఊరేగించి గంగ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తన కుటుంబ సభ్యులతో కలసి దగ్గరుండి వేద పండితుల మధ్య హెూమాన్ని నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ 65 సంవత్సరాల తర్వాత మూడు గ్రామాల ప్రజలు కలిసి ఈ జాతరను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు బాలాజీ , ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు గంగంపల్లి, నసనకోట, వెంకటాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పరిధిలోని మల్లాపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేమారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి శంకర్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాటూరి శంకర్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రావు, పాలసముద్రం చిన్న గంగప్ప, శివానంద, గోవింద రెడ్డి, రాము, లక్ష్మారెడ్డి, సమర సింహా రెడ్డి, సిద్దా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూలీల కడుపు కొడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి

అగళి మేజర్ న్యూస్: అగళి పంచాయతీలో ఉపాధి కూలీలకు పనులు కల్పించకుండా సదరు ఫీల్డ్ అసిస్టెంట్ వారి కుటుంబ సభ్యుల పేరిట మస్టర్లు రాసు కొని కూలీల కడుపు కొడుతున్న అగళి ఫీల్డ్ అసిస్టెంట్ రంగనాథ్ ను వెంటనే తొలగించాలని అగళి పంచాయతీ ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు. ఆరు నెలలుగా నిజమైన కూలీలకు ఉపాధి దొరకక కర్ణాటకకు వలస పోతున్నామని సదరు ఫీల్డ్ అసిస్టెంట్ వేరే పంచాయతీకి చెందిన కూలీల పేర్లతో మస్టర్లు రాసుకొని బిల్లులు నొక్కేస్తున్నాడని అగళి ఉపాధి హామీ కూలీలు గగ్గోలు పెడుతున్నారు.అగళి పంచాయతీలో 600 మంది దళిత కూలీలకు పనులు కల్పించకుండా బినామీ కూలీలకు మస్టర్లు వేసి బిల్లులు డ్రా చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడని కూలీలు వాపోతున్నారు. హార్టికల్చర్ పథకం కింద మామిడి చెట్లు కాకడ పూల చెట్లు తదితర పంటలకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగనాథ్ తమ కుటుంబ సభ్యుల పేరిట మరియు, పని చేయని కూలీల పేరి ట బిల్లులు పెట్టుకొని డ్రా చేస్తున్నాడని అతనిని వెంటనే తొలగించాలని అగళి పంచాయతీ ఉపాధి హామీ కూలీలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటివరకు ఏ ఏ పనులపై ఎంత బిల్లులు డ్రా చేసాడో విచారణ చేయాలని నిజమైన కూలీల కడుపు కొడుతున్న సదరు ఫీల్డ్ అసిస్టెంట్ ను వెంటనే తొలగించాలని అగళి పంచాయతీ ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు

### - కావడి ప్రవీణ్ కుమార్ సహకారం ఎనలేనిది



తనకల్లు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తనకల్లు మండలం కోటపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ కు 25, 584 చెక్కు మంజూరు కావడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తమ ఇబ్బందులను గుర్తించి తమ కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎం సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సాయం మంజూరు చేయించారని, ఎమ్మెల్యే కందికుంట రుణపడి ఉంటామని వారు తెలిపారు. అలాగే తనకల్లు మండలం తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ సహకారం ఎనలేనిదని, తమ పడుతున్న ఇబ్బందులను చూసిన కావడీ ప్రవీణ్ కుమార్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తమకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయం మంజూరుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. తమ కుటుంబం తరపున కామెడీ ప్రవీణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు బబ్లు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ మృతి.. ఎమ్మెల్యే కందికుంట నివాళులు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి మాజీ మున్సి పల్ చైర్మన్ ముజఫర్ అలీ ఖాన్ మంగళ వారం రాత్రి ఆదోని పట్టణంలో మృతి చెందారు. బుధవారం బంధువులు కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని కదిరి పట్టణానికి తీసుకురావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వారి ఇంటి వద్దకు చేరుకొని భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. నాయకులు సైతం నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## శక్తి" యాప్ ఆవశ్యకతపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి టీం బృందాలు జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్ పై మహిళలకు బాలికలకు విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బుధవా రం జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మహిళా డిఎస్పి ఆదినారాయణ పర్యవేక్షణ లో పుట్టపర్తి లోని శక్తి టీం బృందాలు, అంగనవాడి వర్కర్లుకు, మహిళలు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని , అవగాహన కల్పించారు. మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.

## మాజీ సర్పంచ్ తండ్రి అనారోగ్యంతో మృతి

### - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కే పూలకుంట మాజీ సర్పంచ్ అక్బర్ తండ్రి మదర్ వలి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి మృతుడి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ రమణారెడ్డి ,సర్పంచ్ సమీవుల్లా, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రామిరెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల కన్వీనర్ ఎవరు?

### - కన్వీనర్ పదవికి 16 మంది పోటీ.. పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు ఎవరికి ఉంటాయో...

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పదవి ఎవరికి వరి స్తుందో అని మండల ప్రజలు చర్చించుకుం టున్నారు. ఈ నేప థ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడంతో చిల మత్తూరు మండల కన్వీనర్ పదవి కోసం ఏకంగా ఒకరు కాదు.. ఏకంగా 16 మంది బరి లో ఉన్నట్లు సమాచారం. కన్వీనర్ పదవికి పోటీ నెలకొ నడంతో నువ్వా నేనా అంటూ ఎవరికి వారు విశ్వ ప్రయత్నాలు చేసు కుంటున్నారు. పార్టీ అధికారం లేన ప్పుడు ఆ పదవిపై ఆసక్తి చూపని వారు నాయకులు.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే కన్వీనర్ పదవి మాకంటే మాకు కావాలని ఎమ్మెల్యే కార్యాలయం చుట్టూ గిరి ప్రదర్శన చేస్తున్నారు. తమకు అధిష్టానం ఆశీస్సులు మెండుగా ఉన్నాయని.. తమకే పదవి వస్తుందని వారి అనుచరుల వద్ద పలువురు నాయకులు పేర్కొంటున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. కొందరు నాయకులు ఏకంగా తమదైన శైలిలో లాబీయింగ్ మొదలు పెట్టారు. ఉన్న కొంతమంది సీనియర్ నాయకులు మంచి స్వభావం ఉండి పార్టీ కోసం శ్రేయ శక్తులు కృషి చేసి మండలం లోని అన్ని గ్రామాలపై వ్యవస్థలపై పట్టున్న వ్యక్తికి మండల కన్వీ నర్ పదవి బాధ్యతలు అప్పగించాలని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రం పదవి కోసం పోటీ పడుతున్నారు.. తప్ప పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎవరు కానీ మండల పదవి బాధ్యతలు మాకు కావాలని ముందుకు వచ్చిన నాయకులు ఎవరూ లేరు. పార్టీలు మారే నాయకుల కంటే తెలుగుదేశం పార్టీ నా అజెండా నా ప్రాణం ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతాను పార్టీని నమ్ముకున్న నాయ కులకు పార్టీ అధిష్టా నం మండల కన్వీనర్ పదవిని కేటాయిం చడం వల్ల పార్టీ కార్యకర్తలే కాకుండా మండలం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని పార్టీలోని కొందరు నాయకులు చర్చించు కుంటున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అనే నినా దానికి ప్రతికూలంగా అందర్నీ కలుపుకొని పోయే మంచి నాయ కున్ని విద్యావంతున్ని నియమిస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయం. పార్టీలోనే ఏ కార్యక ర్తకైనా కష్టం వస్తే అది తన కష్టంగా భావించి కార్యకర్త వెనుకుండి నడిపించేటువంటి నాయకునికి మండలకన్వీనర్ పదవి బాధ్యతలు అప్పగిస్తే బాగుం టుంది. మండల కన్వీనర్ స్థానానికి చోటామోటా అనే తేడా లేకుండా మండల కన్వీనర్ బాధ్యతలు మంచి యువకునికి ఉత్సాహవంతునికి పదవి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ మరింత ముందుకు దూసుకుపోతుందని కొందరి అభిప్రాయం. ఎమ్మెల్యే బాలయ్య ఫిర్యాదుతో తమకే అవకాశం కల్పిం చాలని చాలామంది తాపత్రయపడుతున్నారని సమాచారం. మండల కన్వీనర్ బాధ్యతలు ఎవరికి అప్పగించాలి అనేది పార్టీ పెద్దలు సమాలోచన చేయా ల్సిన అవసరం చాలా ఉంది అనే పార్టీలోనే సీనియర్ నాయకులు మేధావులు చర్చించుకుంటున్నారు. పార్టీలోనే కొంత మంది నాయకులు అయితే బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి పార్టీ పదవి ఇవ్వాలని పట్టు పట్టినట్లు సమాచారం ఏది ఏమైనా పార్టీ కోసం తనకున్న ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సైతం వదులుకొని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ కోసమే కష్టపడే పని చేస్తున్నటువంటి ప్రస్తుతం మండల కన్వీనర్ రంగారెడ్డికి పదవి బాధ్యతలు అప్పగించి, అతని కొనసాగించాలని కొంతమంది మేధా వులు అభిప్రాయపడుతున్నారు. అతనికి అందర్నీ కలుపుకొని పోయే స్వభావం నైతికత ఉన్నాయి. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా కార్యకర్తల కోసం తెలుగుదేశం పార్టీ కోసం తన శ్రేయ శక్తుల కృషి చేస్తున్నటువంటి వ్యక్తి రంగారెడ్డి అని మండలంలోని కొంతమంది సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అయితే పార్టీ అధిష్టా నం మండల కన్వీనర్ పదవి బాధ్యతలు ఎవరికి అప్పగిస్తుందో అని మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వేసి చూస్తున్నారు.

## హెచ్ఐవిపై వీధి నాటకం ద్వారా అవగాహన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఇలా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపాన హెచ్ఐవి పై ఎం ఆర్ డి ఎస్ సరోజమ్మ కళాబృందం వీధి నాటకాన్ని ప్రదర్శించారు. నాటకంలో హెచ్ఐవి ఎలా వ్యాపిస్తుంది, హెచ్ఐవి సోకిన వ్యక్తి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధితోకిన వ్యక్తి పట్ల వివక్షత చూపకూడదంటూ కళాజాత సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్



ఆఫీసర్ భాను ప్రకాష్, వైద్య సిబ్బంది జన జాగృతి కదిరి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, శిల్ప, శ్రీవాణి ,నిర్మల ,ప్రసన్న, నారాయణమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్ట్..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని గొల్లవారి పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన మేరకు తమకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరం పై దాడులు చేయడం జరిగిందన్నారు. జూదరుల నుండి 51 620 నగదు స్వాధీనం చేసుకున్నామని పట్టుబడిన జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడులలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనపడుట లేదు



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో ని పావగడ రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రంగప్ప గుజిరి వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించేవారు. కుమారుడు బాలాజీ(16) గత 15 నెలలుగా కనబడటం లేదని,. బాలాజీ కోసం తండ్రి రంగప్ప స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ కంప్లైంట్ కూడా ఇచ్చామని అదేవిధంగా కుటుంబ సభ్యులు బాలాజీ కోసం అనేక చోటు వెతికామని తండ్రి రంగప్ప తెలిపారు. బాలాజీ ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు. 9959492627.

## మూడు రోజులు పాటు తాగునీటి సరఫరా నిలిపివేత

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ నుండి కదిరి పట్టణానికి సరఫరా అవుతున్న తాగునీటిని మూడు రోజుల పాటు నింపి వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ వాటర్ సరఫరా పంప్ హౌస్ వద్ద మోటార్ మరమ్మతులకు గురైందని, 500 ఎం ఎం డైలీ పంపింగ్ మెయిన్ పైప్ లైన్ కారణంగా, సదరు పైప్ లైన్, మోటార్ మరమ్మతులు చేయాల్సి ఉండగా ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు కదిరి పట్టణానికి తాగునీటి సరఫరా ఉండదని కమిషనర్ తెలియజేశారు. పట్టణవాసులు విషయాన్ని గ్రహించి సహకరించాలని కమిషనర్ కోరారు.

## పింఛన్ల రీ వెరిఫికేషన్ కార్యక్రమం

మడకశిర మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా ప్రభుత్వ ఆదేశాల మేరకు డిఆర్డిఏ పిడి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం అమరాపురం మండలానికి చెందిన తమ్మిడే పల్లి, మద్దనకుంట, శివరం పంచాయతీల పరిధిలో ఉన్న పింఛన్ దారులు రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని డాక్టర్ డేవిడ్ చేప ట్టారు.. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్ట్ సీసీ టి మంజునాథ, వెంకటేష్, నాగమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతు, డిఏ దేవరాజు పాల్గొన్నారు.



# అర్హులకు రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** బ్యాంకర్లు శ్రీ సత్య సాయి జిల్లాలోని రైతులకు, చేనేత కార్మికులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అర్హులైన ప్రజలకు విరివిగా రుణాలు అందివ్వాలని కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అన్నిశాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్ల భాగస్వామ్యంతో జిల్లాలో స్థిరమైన వృద్ధిరేటు సాధనకు కృషి చేద్దామన్నారు. అర్హులైన వారికి స్టాండప్ ఇండియా, పీఎంఈజీపి, చేనేత కార్మికులకు రుణాలకు అందజేయాలన్నారు. అన్ని రిజర్వ్ విలేజ్ వెబ్‌ల్యాండ్ సమస్యలను జాయింట్ కలెక్టర్ తో చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.




పిఎం సూర్య ఘర్ పథకం దరఖాస్తుల గురించి సమావేశాన్ని నిర్వహించేందుకు ఎమ్మెల్యేలు, ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డీఈఈలు, తహశీల్దార్లు, ఏపీఎం, మెప్మా మరియు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, పీఎం సూర్య ఘర్ సమావేశ తేదీలు మరియు వేదిక వివరాలు ఒక వారంలోపు అందజేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణాలు 7054 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, మొత్తం వ్యవసాయ రుణాలలో 9772 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ క్రింద 1245 కోట్లు, ప్రాధాన్యత రంగాల పైన 11,282 కోట్లు, మొత్తం రుణాలు 11,870 కోట్ల లక్ష్యంగా,14,168 కోట్లు మంజూరు చేయడం జరిగిందని. ముద్ర రుణాల మొత్తం 495 కోట్ల లక్ష్యంగా 534 కోట్లు మంజూరు చేయడం జరిగిందని లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన కౌలు రైతులకు, వ్యవసాయ రంగంలో డ్రోన్ లకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని, ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. అనంతరం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా వార్షిక ప్రణాళిక 2025-26 పుస్తకమున్ని జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# జేఎన్టీయూఏ 14వ స్నాతకోత్సవ ఏర్పాట్లపై సమీక్ష..

## - దిశా నిర్దేశం చేసిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో 14 స్నాతకోత్సవ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ ఈనెల 17వ తేదిన 14 వ స్నాతకోత్సవాన్ని నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కులపతి, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చాన్సలర్ హొదాలో పాల్గొంటారని, ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని డాక్టర్ సత్యనారాయణ చావా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్లు, ముఖ్య అతిథిగా కాన్పూర్ ఐ.ఐ.టి. రిటైర్డ్ ఆచార్యులు ఎం.ఆర్ . మాధవ్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నాతకోత్సవానికి సంబంధించన ఏర్పాట్లు గురించి



చర్చించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ స్నాతకోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ను చేస్తున్నామని, వాటికీ సంబంధించిన వివిధ కమిటీలను ఏర్పాట్లు చేశామని, స్నాతోకోత్సవం యూనివర్సిటీ కి ఒక పండుగ లాంటిదని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో పీహెచ్డీ పట్టాలు, గోల్డ్ మెడల్స్ ను అందజేస్తున్నామని, విద్యార్థులు ఉదయం 9.30 గంటలలోపు 17 వ తేదిన ఆడిటోరి యమునకు చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య పి. సుజాత, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, ఆచార్య ఎ.పి. శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య చంద్ర మోహన్ రెడ్డి, కోఆర్డినేటర్స్ డాక్టర్ అరుణ మస్తాని పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని

కణేకల్లు : మేజర్ న్యూస్: సీనియర్ పాత్రికేయులు వై. ప్రదీప్ రెడ్డి కూతురు వై. నిత్యారెడ్డి సీబీఎస్ఈ ( సెంట్రల్ సిలబస్) పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిం ది. అనంతలక్ష్మి స్కూల్లో చదివిన ఈ విద్యార్థిని పది పరీక్ష ఫలితాల్లో 445/500 మార్కులతో సత్తా చాటింది. మెరుగైన ఫలితాలు సాధించడంతో పాఠశాల యాజమా న్యంతో పాటు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 89 శాతం మార్కులు రావడానికి ఉపాధ్యాయుల కృషి కూడా ఎంతో ఉందని వారి ప్రోత్సాహంతో పాటు తల్లిదండ్రుల సహకారంతో ఉందని విద్యార్థిని నిత్యా రెడ్డి పేర్కొన్నారు.



# ముందస్తు అవగాహన పెంపొందించుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ పొందడం సులభతరం

## - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కెవిఎల్ఎన్ ప్రసాద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డ్రైవింగ్ లైసెన్స్ కోసం జిల్లా రవాణా శాఖ కార్యాలయంకు వచ్చే ప్రతి వాహనదారుడు స్థానిక కార్యాలయంలో డిస్ ప్లే బోర్డులో ప్రదర్శించే వీడియోలను వీక్షించి... అవగాహన పెంచుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ పాస్ కావడం సులభతరమని అనంతపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కేవీఎల్ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం డ్రైవింగ్ లైసెన్స్ ల కోసం జిల్లా రవాణా శాఖ కమిషనర్ కార్యాలయానికి హాజరైన వాహనదారులకు .. డ్రైవింగ్ ట్రాక్ లోకి వెళ్లకముందే వాహనాలు ఎలా నడపాలి.... సిగ్నల్స్ వద్ద ఎలాంటి నిబంధనలు పాటించాలి అనే అంశాలపై మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టర్ కేవీఎల్ఎన్ ప్రసాద్ వాహన దారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ ల కోసం జిల్లా కార్యాలయానికి వచ్చే ప్రతి వాహనదారుడుకు ముందస్తు అవగాహన కోసం కార్యాలయంలో డిస్ ప్లే బోర్డు ఏర్పాటు చేశామని, అందులో డ్రైవింగ్ ట్రాక్ లో వాహనదారుడు వాహనం ఎలా నడపాలి... మలుపులు... సిగ్నల్స్ వద్ద నిబంధన పాటించాలని అంశాల పై క్షుణ్ణంగా పరిశీలించి.... ఆ తర్వాత లైసెన్స్ టెస్ట్ కోసం డ్రైవింగ్ ట్రాక్ లోకి వెళ్లి వావనాలు నడపడం వల్ల లైసెన్స్ టెస్ట్ సులభతరంగా పాస్ కావడానికి అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారుడు దీనిపై అవగాహన పెంచుకొని తమ వాహన డ్రైవింగ్ లైసెన్స్ కోసం హాజరుకావాలని ఎంవీఐ కె వి ఎల్ ఎన్ ప్రసాద్ తెలియజేశారు.



# సచివాలయ అమ్మినిటీస్ కార్యదర్శులతో సమావేశం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపాలిటీకి 92.50 కోట్ల రూపాయలు నిధుల జీవో విడుదల అయినది కనుక వార్డు అభివృద్ధి కొరకు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ అమ్మినిటీస్ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ ఛాంబర్ లో మునిసిపల్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సమావేశం ఏర్పాటు చేసియున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా వార్డులలో ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి ప్రతివార్డు సందర్శించి ఆయా వార్డుల్లో ప్రజలకు అత్యవసరమైన రహదారులు మరియు కాలువలు ఏర్పాటు చేయు నిమిత్తం ప్రాధాన్య పరంగా ప్రతిపాదనలు చేసి నివేదికను అందించాలని, గతంలో 66కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు అన్ని వార్డుల్లో ఉన్నాయని అయితే గత ఆరు సంవత్సరాలుగా కొన్ని కొన్ని వార్డులలో ఇతరత్ర నిధులతో ఇప్పటికే రోడ్డు పూర్తయి ఉంటే వాటిని మినహాయించి కొత్త వాటికి ప్రతిపాదనలు చేయాలని పేర్కొన్నారు. 92.50 కోట్ల రూపాయలతో వేసిన ప్రతిపాదనలు ఎమినిటి సెక్రటరీలు ప్రతి వార్డులలోకి వెళ్ళి రోడ్లు, కాలువలు, లైటింగ్ వంటివి ప్రతిపాదనలలో తెలిపినట్లు పరిశీలించి త్వరితగతిన తదుపరి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ లు వాణి, ఆనందరాజు, ఏఈలు జనార్ధన్, ధీరజ్ మరియు ఎమినిటి సెక్రటరీలు పాల్గొన్నారు.



# నీటి ట్యాంకుల శుభ్రం

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ ముత్తిపల్లి గ్రామం నందు ఉన్న నీటి ట్యాంకులను బుధవారం ఎంపీడీవో పోలప్ప కార్మికులచే శుభ్రం చేయించారు. తాగునీటి ట్యాంక్ వద్ద పారిశుధ్యం పేరుకుపోవడంతో శుభ్రం చేయించి బ్లీచింగ్ చెల్లించారు. అలాగే థాంక్యూ సార్ అప్పారావు అవుతున్న పైపులైన్ గేట్ వాల్ పగిలిపోవడంతో నీరు లీకేజీ కావడం జరుగుతోంది.. వాల్ కు సైతం మరమ్మ తులు చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయుడు పాల్గొన్నారు.



### కదిరి నుంచి శ్రీశైలానికి కడప మీదుగా

# సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు

### - డిపో మేనేజర్ మైనుద్దీన్

కదిరి, మేజర్ న్యూస్: కదిరి నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు తాడిపత్రి మీదుగా వెళ్ళు సర్వీసును ప్రయాణికుల కోరిక మేరకు సదరు సర్వీసు ను ఈనెల 15 నుంచి (గురువారం) నుండి కదిరి పులివెం దుల, కడప ,మైదుకూరు,ఆళ్లగడ్డ,నంద్యాల ఆత్మకూరు, దోర్నాల మీదుగా శ్రీశైలం కు నడుపుతున్నట్లు కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. కదిరి నుంచి రాత్రి 7.30 గంటలకు బయ లుదేరి పులివెందుల, కడప, నంద్యాల, ఆత్మకూరు, దోర్నాల మీదుగా శ్రీశైలానికి ఉదయం 7 గంటలకు చేరుకుంటుందని వివరించారు. తిరిగి శ్రీశైలంలో రాత్రి 7.30 గంటలకు బయలుదేరి అదే మార్గంలో కదిరికి ఉదయం 6.30 గంటలకు చేరుకుం టుందని తెలిపారు. ఈ సర్వీసుకు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యము(www apsrtc online) కూడా ఉందని పేర్కొన్నారు. కదిరి ప్రాంత వాసులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ మైనుద్దీన్ కోరారు.

## కర్ణాటక మద్యం సీజ్.. పలువురు అరెస్ట్




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కర్ణాటక మద్యం విక్రయిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు పుట్టపర్తి ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అనంతపురం వారి ఆదేశాల మేరకు, పుట్టపర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం దాడులు నిర్వహించగా, నల్లమాడ మండల కేంద్రంలో ముందస్తు సమాచారం మేరకు దేగల జనార్ధన్ హోటల్లో తనిఖీలు నిర్వహించగా, 63 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను సిజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కేసు చేదింపు క్రమంలో అతని భార్య లక్ష్మి, బాబావలి, వినోద్, వెంకటరమణ లతో కలిసి కొంతమంది సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు మా వీధులకు ఆటంకం కల్పించారు. అందువలన వారిపై నల్లమాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైసీఐ నాగరాజు హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు, ప్రసాద్ ,నాగభూషణం, పోలీసులు అల్లా బకాష్, నరసింహారెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## శిశు రక్షణపై చైల్డ్ అండ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని కట్ల వద్దనున్న ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం చెల్లి ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో శిశు రక్షణ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో పోలప్ప, తాసిల్దార్ మురళీకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్, హాజరయ్యారు. అధికారులు మాట్లాడుతూ శిశురక్షణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని గ్రామస్థాయిలో శిశు సంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. సెల్ఫ్ అండ్ ప్రాజెక్ట్ మేనేజర్ అరవింద్ ,కోఆర్డినేటర్ సుమతీ మాట్లాడుతూ సమాజంలో శిశు హక్కులు రక్షణ బాలలపై జరిగే దుర్వినియోగాలు నివారించడంపై అవగాహన కల్పించడం జరిగింది. కమ్యూనిటీ మొబలైజర్లు తమ అనుభవాలను సమస్యలను సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బందితో పాటు గ్రామీణ వైద్య సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్వాడి కార్య కర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ వలన మృతి చెందాడంటున్న రెవెన్యూ అధికారులు షాక్ వల్ల మరణించలేదంటున్న విద్యుత్ అధికారులు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామం నివాసి అయిన హరిజన యెల్లప్ప(70) విద్యుత్ శాఖ గురై మృతి చెందినట్లు డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్ తెలిపారు. సందర్భంగా డిటి విశ్వనాథ్ మాట్లాడుతూ బుధవారం ఉదయం తమ కొట్టమునకు జమ్ము కోయడానికి వేదవతి హగిరి దగ్గర గల వంకలోకి వెళ్లి విద్యుత్ షాక్ కు గురై అక్కడక్కడే మృతి చెందాడు అన్నారు. మృతుడు ఎల్లప్పకు 5మంది సంతానం కలరు. 2 కుమారులు, 3 కుమార్తేలు వీరందరికి వివాహం అయిందని తెలిపారు. ఇదే విషయాన్ని విద్యుత్ ఏఈని అడగగా కరెంటు షాక్ కొట్టడానికి దగ్గర్లో ఏ విధమైన ఆధారాలు లేవని గడ్డి కోయడం వలన ఎండకి ఇలా జరిగింటాదని ఆయన తెలిపారు. ఇలా అధికారులు విద్యుత్ షాక్ అని, విద్యుత్ షాక్ కాదని చెప్పడం గమనర్హం.



# హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన నరసింహుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బహుళ విదియ బుధవారం నారసింహుడు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి సుప్రభాత సేవ, మహాభిషేకం, సుగంధ పరిమాణాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై ఉంచారు. భాజా భజంత్రీల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి హనుమంత వాహనంపై కొలువు దీర్చారు. తదనంతరం అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి ఆలయ తిరువీధుల వెంబడి స్వామివారిని ఊరేగించారు. నరసింహ స్వామి హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పురవీధుల వెంబడి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. హనుమంత వాహనోత్సవం నిర్వహణకు ఉభయ దాతలుగా కీర్తిశేషులు గుర్రం శ్రీరాములు భార్య గుర్రం రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు గుర్రం సుధాకర్, గుర్రం రవీంద్రనాథ్, (శాంతి, సుధా థియేటర్ యజమాని అనంతపురం) వ్యవహరించారు. ఈ



కార్యక్రమంలో అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కేశవ నగర్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురుస్వామి విజయకుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్, అయ్యప్ప మాలధారణ భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుచున్నారు. ఇందులో భాగంగా చివరి రోజు స్వస్తి వాచనం, యంత్ర ప్రతిష్ట, అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపనలు, వివిధ హోమాలు అర్చకుల వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. తదుపరి మహా కుంభాభిషేకం కాలన్యాసములు ప్రథమ కాలార్చన, మహర్షి వేదన తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ డి ఏ కార్యాలయ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, గురు స్వామి ఆశీస్సులను కూడా పొందారు. అయ్యప్ప మాల ధారణ భక్తాదులు ముక్తకంఠముతో ఆలపించిన అయ్యప్ప పాటలు అందరినీ భక్తి పారవశ్యంలో ముంచేతాయి. తదుపరి సాయంత్రం అయ్యప్ప



ఉత్సవమూర్తులకు పట్టణములో గ్రామోత్సవాన్ని కూడా నిర్వాహకులు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ యొక్క అయ్యప్ప దేవాలయ నిర్మాణం విజయవంతం కావడం, అయ్యప్ప స్వామి ప్రతిష్టించడం పట్టణ ప్రజలు, భక్తాదులు, పుర ప్రముఖుల సహాయ సహకారాలతో విజయవంతం కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి అన్న ప్రసాద వితరణ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తాదులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పర రాజు మరణం పార్టీకి తీరని లోటు

### - మాజీ ఎంపీ వైసీపీ నేత తలారి రంగయ్య

కుందుర్పి, మేజర్ న్యూస్ : గత గురువారం కుందుర్పిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త ఉప్పర రాజు మృతి పార్టీకి తీరని లోటని కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. గత గురువారం మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జెడ్పిటిసి రాధాస్వామి గాయపడగా, ఆయనతో పాటు ప్రయాణిస్తున్న వైసీపీ సీనియర్ కార్యకర్త ఉప్పర రాజు మృతి చెందిన విషయం తెలిసిందే. వైసీపీ జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కుందుర్పి మండల వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడుతో కలిసి మాజీ ఎంపీ తలారి రంగయ్య బుధవారం కరిగానపల్లెలో మృతుడు ఉప్పర రాజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను, వారి అన్న సతీష్ తో కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉప్పర రాజు భార్య కమలమ్మతో మాట్లాడుతూ మీ కుటుంబానికి వైయస్సార్సీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మీ పిల్లలను మంచి చదువులు చదివించాలని ఎప్పుడూ అధైర్య పడొద్దు వైసిపి కుటుంబ సభ్యులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉప్పర రాజు మృతి పార్టీకి తీరని లోటని ఆయన పార్టీకి జగన్ అన్న సైనికుడిలా పని చేశాడని అన్నారు. కుటుంబ అవసరాల నిమిత్యం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ సూరి, వైస్ ఎంపీపీ, బీమ్ రెడ్డి, మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ సింగిల్ విండో



అధ్యక్షులు వన్నూర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎంపీపీ భర్త నాగరాజు, పంచాయతీల సర్పంచులు గంగాధర్, ప్రభాకర్, ఎంపీటీసీలు డాక్టర్ ఈరన్న బసవరాజు, మమత వైసిపి నాయకులు విజయ్ కుమార్, వెంకటేష్, లింగప్ప, తిప్పేస్వామి, సీనియర్ నాయకులు భీమప్ప, ఎస్సీ సెల్, తాలూకా అధ్యక్షులు, ఎన్ తిప్పేస్వామి, చేనేత విభాగం, అధ్యక్షులు, ఆర్ శ్రీనివాసులు, మేధావి విభాగం, అధ్యక్షులు, ఎస్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు తిమ్మరాజు, లెలిన్ బాబు, నాగభూషణ, మాజీ డీలర్,

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

కదిరి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్జీవో భవనంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు యాకుబ్ ఖాన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు సవరించి నాలుగు లేబర్ కోడ్స్ బిల్లులు తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20న చేపట్టిన సమ్మెలో అన్ని రంగాల ఉద్యోగ, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్ళు, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసులు,



ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కార్మిక సంఘం నాయకులు శంకర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు తిరుపాల్, జనార్ధన్, బాలకృష్ణ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఔట్సోర్సింగ్ కార్మిక సంఘం నాయకులు రామ్మోహన్, పద్మావతి, ఫాతిమా సిఐటియు నాయకులు జి.ఎల్. నరసింహులు, బాబ్జాన్, ముస్తాక్, రఫీ, ఉదయ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల బకాయి బిల్లులు చెల్లించాలి : సిపిఐ




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో 2014-19 మధ్య కాలంలో ప్రభుత్వ అనుమతితో నిర్మించుకున్న పక్కా ఇళ్ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం పాలనలో మండల వ్యాప్తంగా ఇల్లులేని నిరుపేదలను గుర్తించి సుమా రు 1212 మందికి ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇల్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో కొన్ని పూర్తి కాగా, వివిధ కారణాల వలన మరి కొన్ని వివిధ స్థాయిలలో నిలిచి పోయాయన్నారు. వీటికి సంబంధించి సుమారు కోటి రూపాయలు లబ్ధిదారులకు అందాల్సి ఉంద న్నారు..2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గత ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇళ్ల బిల్లులను నిలిపి వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయానికి తోడుగా నిరుపేదలు మరింత అప్పులు చేసి ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకున్నారని, ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అందక పోగా ఇంటి నిర్మాణానికి అప్పుల పాలు కావాల్సి వచ్చిందన్నారు. గత వైకాపాలనలో మంజూరైన ఇళ్లకు సంబంధించిన బకాయి బిల్లులను జూన్ నెల లోగా అందజేసి గృహప్రవేశాలు చేయించాలని కూటమి ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పాలనలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడం దారుణం అన్నారు. వైకాపా పాలనలో నిర్మించిన పక్కా ఇళ్లతో పాటు గత తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో నిర్మించిన పక్కా ఇళ్ల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో లబ్ధిదారుల తో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## మాజీ జిల్లా విద్యాశాఖాధికారి అనారోగ్యంతో మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం ములకలేడు గ్రామములో 1949 లో నిరుపేద దళిత కుటుంబములో జన్మించిన ఆనందమూర్తి ఉన్నత విద్యను అభ్యాశించి ఉద్యోగరీత్యా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో లెక్చరర్ గ , ప్రొఫెసర్ గ , జెడ్పీ సి ఇఓ గ, జిల్లా విద్యాశాఖ అధికారిగ అనంతపురం జిల్లాలో పనిచేసి చివరిగ విజయనగరం జిల్లాలో పదవీవిరమణ పొందడం జరిగింది . ఆనందమూర్తి యొక్క భౌతిక కాయానికి రేపు 15/5/2025 న ఉదయం శెట్టూరుమండలం ములకలేడు గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని విద్యా శాఖ లోనే ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న పెద్దకుమారుడు మల్లికార్జున , రెండవ కుమారుడు బాలు , చిన్న కుమారుడు వివేక్ తెలిపారు .

### మాజీ జిల్లా విద్యాశాఖాధికారి మృతికి ఎంఈఎఫ్ సంతాపం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా మాజీ విద్యాశాఖ అధికారి శెట్టేల ఆనంద మూర్తి అనారోగ్యంతో మృతి చెందడం పై మాదిగ ఉద్యోగుల సమఖ్య ( ఎంఈఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు వై రామన్న బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వారు మాట్లాడుతూ ఆనంద మూర్తి 1980 లో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగాన్ని ప్రారంభించి, 1996 - 2004 వరకు పరిషత్ విద్యాధికారి గా పనిచేశారన్నారు. తరువాత 2004 - 2006 వరకు అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి గా పని చేశారన్నారు. ఆ తర్వాత ఐటిడిఎ, ఎస్సీఈఆర్టీ లలో పనిచేసి 2008 లో పదవీ విరమణ పొందారని తెలిపారు. జిల్లా విద్యాశాఖలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆనందరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నూతనంగా ఏడిఎంఎస్ కంపెనీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన షోరూం ప్రారంభోత్సవం..

### - కస్టమర్లు సద్వినియోగం చేసుకోండి - డిస్ట్రిబ్యూటర్ బోధన్ చౌదరి నాగరాజులు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రుద్రంపేట నేషనల్ హైవే డి- మార్ట్ సమీపాన నూతన సాంకేతిక టెక్నాలజీతో కూడిన ఏడి ఎమ్మెస్ కంపెనీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన షోరూంను డిస్ట్రిబ్యూటర్ మదమంచి బోధన్ చౌదరి నాగరాజు లు ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఎంఎస్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ మదమంచి భోజనం చౌదరి నాగరాజు లు మాట్లాడారు. అనంతపురం కడప కర్నూలు జిల్లాల ఏడి ఎమ్మెస్ కంపెనీ ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాల విక్రయ షోరూములు ఉన్నాయన్నారు. నూతన సాంకేతిక టెక్నాలజీతో 18 రకాల సింథటిక్ బాడీతో కూడిన ఏ డి ఎం ఎస్ కంపెనీ కి చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విక్రయ నిమిత్తం కస్టమర్లకు అందుబాటులో ఉంచామన్నారు. ఎడిఎంఎస్ కంపెనీకి చెందిన శఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం రూ. 75 వేల నుంచి రూ. రెండు లక్షల 35 వేల వరకు ఉన్నాయని. బ్యాటరీ గ్యారెంటీ మూడు సంవత్సరాలని.. ఒక్కసారి ఛార్జింగ్ చేసుకుంటే 100 కిలోమీటర్ల నుంచి 180 కిలోమీటర్లు ప్రయాణించవచ్చునని తెలిపారు. ఏడిఎంఎస్ కంపెనీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం కొనుగోలు



చేసుకునే వాహనదారులకు లోన్ సౌకర్యంతో పాటు ప్రయాణించేటప్పుడు ఏమైనా వాహనం ట్రబుల్ ఇస్తే వెంటనే మెకానిక్ అందుబాటులో ఉంటారని తెలిపారు. కావునా ఎలక్ట్రి క్ ద్విచక్ర వాహనాలపై ఆసక్తిగల కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## స్నేహితుడు రవితేజ జ్ఞాపకార్థం ఒక్కటైన కాలనీ వాసులు - క్రికెట్ మ్యాచ్‌తో నివాళి

తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శివంపల్లి దారి లోని శ్రీ వాసవి స్కూల్ పక్కన రవి తేజ జ్ఞాపకార్థం క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు . ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతూ శివంపల్లి గ్రామంలో మా స్నేహితుడు రవితేజ చిన్న వయసులోనే మూత్రపిండాల వ్యాధితో మరణించడం మాకు గుండెలు పిండేసే బాధగా ఉందని ఆ స్నేహితునికి క్రికెట్ మ్యాచ్ తో ఘన నివాళి అర్పించాలని ఉద్దేశంతో రవితేజ జ్ఞాపకార్థం ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఇందులో విజేతలకు ప్రథమ బహుమతిగా 40,116 , ప్రథమ రెండవ బహుమతిగా 20,16లు బహుమతి అందజేస్తున్నట్లు వారు తెలిపారు. అందులో బాగంగా బుధవారం నాడు క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు .ఇందులో మొదటగా రెండు జట్లు తలపడి బుధవారం నాడు రెండు జట్లు విజేతలు అయ్యాయి ఈ క్రికెట్ మ్యాచ్ తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్నేహితుడికి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో అభివృద్ధి కావాలని ఈ సంస్కృతి సమాజంలో పెంపొందాలని ఆమె ఆకాంక్షించారు ఈ క్రికెట్ నందు తెదేపా మండల నాయకులు పక్కిరా రెడ్డి , ముంటి మడుగు వినోద్ కుమార్ శివంపల్లి బిసి కాలనీవాసులు , మండల ప్రజలు యువకులు పాల్గొని ఉత్సాహంగా ఆసక్తిగా తిలకించారు

## ఘనంగా తలుపుల గంగాధర్ జన్మదిన వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తలుపుల గంగాధర్ ఇంటి వద్ద ఈ వేడుకలు జరిగాయి. బిజెపి నాయకులు తలుపుల గంగాధర్ కు పలువురు నాయకులు పూలమాలలు వేసి దృశ్యాలు కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్, మహిళా నాయకురాలు కృష్ణవేణమ్మ, జిల్లా కార్యదర్శి అశోక్ బాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు, రూరల్ మండల ఉపాధ్యక్షుడు రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి హరీష్ బాబు, ఎన్ పి కుంట ఇంతియాజ్, కుటాగుల్ల నారాయణ శీను, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ తరగతులు



పుట్టపర్తి.మేజర్ న్యూస్: ఎస్సీ మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్టు శ్రీ సత్యసాయి జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరికృష్ణ పేర్కొన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో హిందూపురం నందు ముక్కిడి పేట లోని పాత ఎస్సీ ప్రభుత్వ హాస్టల్ నందు ( షెడ్యూలు కులాలు)లోని నిరుద్యోగ మహిళలకు టైలరింగ్ నందు రెండు నెలలు పాటు, 16 నుండి 35 సంవత్సరములు వయసు గల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చి పూర్తి చేసుకున్న వారికి ప్రముఖ ప్రైవేటు కంపెనీల యందు ఉద్యోగము కల్పించ బడునన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్ కార్డు, 2 పాస్ ఫోటోలు తీసుకొని 9052901657 నెంబర్ ను లేదా ముక్కడి పేటలో వున్నా సెంటరను సంప్రదించాలని అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు తెలిపారు.

## వివాహానికి హాజరైన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జేఎన్టియు ఎదురుగా సంప్లాత్ కమ్యూనిటీ గెస్ట్ హౌస్ లో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు కుమార్తె వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులు అమృత సాయి కృష్ణా లను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఏపీఎంఆర్పిఎస్ ,జిల్లా నాయకులు పాస్టర్లు మనిషా ,సాకే విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ శిబిరం ఆకస్మికంగా తనిఖీ

గుంతకల్లు, అర్బన్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంధాలయాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంధాలయం నందు కూడా ఘనంగా నివ్వహించబడుచున్నవి. బుధవారం గుంతకల్లు గ్రంధాలయాధికారి పి కమ్మన్న వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమము లో భాగంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలకు సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీధరన్ చే చిత్రలేఖనము నందు మెలకువలు నేర్పించడమైనది మరియు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గంగరాజుచే పిల్లలకు చక్కని పాటలు పాడించి అలరించడమైనది. ఈ సందర్భంగా ఆకస్మికంగా తనిఖీ కి విచ్చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి మతి రమ మాట్లాడుతూ పౌర గ్రంధాలయ సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ వేసవి శిక్షణ శిభిరాలను పిల్లలు చక్కగా ఉపయోగించుకొని విజ్ఞానము పెంచుకోవాలని కోరారు. సెలవుల యందు మరియు తీరిక సమయముల యందు పిల్లలు గ్రంధాలయాన్ని సందర్శించే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు గ్రంధాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంధాలయాధికారిణి, సిబ్బంది సి రాము పాఠకులు పాల్గొన్నారు.

## లోడింగ్ అన్లోడింగ్ పనులు కార్మికులకే యివ్వాలి

### – ఎస్ నాగేంద్ర కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

### – పదవరోజుకు చేరిన స్టోర్స్ హమాలీల ధర్నా




అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయం వద్ద ట్రాన్స్ఫార్మర్ లోడింగ్ అన్ లోడింగ్ పనులు హమాలీ సొసైటీకి కేటాయించాలని గత పది రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్నారు. బుధవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ దీక్షా శిఖరం సందర్శించి మద్దతు తెలియజేశారు.

14 సంవత్సరాలుగా ట్రాన్స్ఫార్మర్స్ లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న కార్మికులకు నామినేషన్ పద్ధతి ద్వారా ఇవ్వాలని, ప్రైవేట్ కాంట్రాక్టు కాకుండా.. హమాలి సొసైటీకే టెండర్ అప్పగించాలని తెలియజేస్తూ.. గత పది రోజులుగా సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా హమాలీలకే నామినేషన్ పద్ధతి ద్వారా పనులు అప్పగిస్తున్నారు గత సంవత్సరం కార్మికులను బెదిరించి ఎటువంటి అనుభవం లేని ప్రైవేటు వ్యక్తి పనులు అప్పగించడం జరిగిందన్నారు. వారు కనీస వేతనాలు అమలు చేయట్లేదు ఈపీఎఫ్ చెల్లించలేదు ప్రైవేట్ కాంట్రాక్టర్లు వస్తే హమాలీలకు తీవ్రమైన అన్యాయం చేస్తారని డిమాండ్ చేశారు. గత టెండర్ ద్వారా నష్టం జరిగిందని కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే భవిష్యత్తులో హమాలీ సొసైటీకే పనులు అప్పగిస్తామని ఆనాడు అధికారులు హామీ ఇచ్చారు. హామీని అమలు చేయకపోగా రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాలలో ట్రాన్స్ఫార్మర్లు లోడింగ్ అన్ లోడింగ్ పనులు హమాలి సొసైటీలకు టెండర్ ఇస్తుంటే అనంతపురం జిల్లాలో ప్రత్యేకంగా రాజకీయ జోక్యంతో ప్రైవేట్ వ్యక్తులకు టెండర్లు ఇవ్వడానికి టెండర్ షెడ్యూలు తయారు చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కార్మికుల పొట్ట కొట్టకుండా 14 సంవత్సరాలుగా ఎటువంటి రిమార్కు లేకుండా హమాలీ పనిలో చేసుకుంటున్న హమాలీలకు అన్యాయం చేయడం సరైంది కాదని ఆవేదన చేశారు. హమాలీ సొసైటీకి టెండర్ ఇవ్వాలని లేని పక్షాన ఆందోళన పోరాటాలు పెద్ద ఎత్తున చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ఫర్ హమాలి యూనియన్ నాయకులు హాజీవ్ అలీ, షామీర్ భాష, గంగాధర్, రామాంజనేయులు, చెన్నకేశవులు, మున్ని, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కడప మేయర్ సస్పెన్షన్ దుర్మార్గం

## – చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది

### – అనంతపురం నగర మేయర్ వసీం సలీం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఇష్టానుసారమైన వ్యవహారంతో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య బద్ధంగా కడప మేయర్ గా ఎన్నికైన సురేష్ బాబును సస్పెండ్ చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది పూర్తిగా అనైతికమని ఆయన మండిపడ్డారు. కడప నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 50 మంది కార్పొరేటర్లు ఉండగా, వారిలో 49 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు విజయం సాధించారన్నారు. లేనిపోని ఆరోపణలతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని మేయర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం అప్రజాస్వామీకమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ ఇలాంటి కక్ష సాధింపు చర్యలు జరగలేదన్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. నారా లోకేష్ కనుసన్నలలో కొనసాగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో కొనసాగుతోందని ఆయన మండిపడ్డారు. ఇందులో భాగంగా కడప మేయర్ స్థానాన్ని ఎన్నికలలో ఎలాగా గెలవలేమని భావించిన కూటమి ప్రభుత్వ పెద్దలు దొడ్డి దారిన కడప మేయర్ పీఠాన్ని వైయస్సార్సీపి కి చెందిన కడప మేయర్ ను తొలగించడం జరిగిందని ఆయన మండిపడ్డారు. ఇందులో ప్రధానంగా కడప శాసన సభ్యురాలు మాధవి రెడ్డి తన నీచ రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. కౌన్సిల్ సమావేశంలో మేయర్ పక్కన కుర్చీ వేయలేదని అక్కస్సుతో ఇలాంటి నీచ రాజకీయాలకు ఆమె తెర లేపారన్నారు. కడప మేయర్ పక్కన సీటు కోసం ఆమె కౌన్సిల్ సమావేశంలో ఇష్టానుసారంగా వ్యవహరించి మొత్తం కౌన్సిల్ ను తప్పుదోవ పట్టించే దిశగా రభస చేసిన అనేక సందర్భాలు ఉన్నాయన్నారు. తన పంతం నెగ్గించుకునే క్రమంలో భాగంగా ఆమె తన పంతాన్ని నెగ్గించుకునే క్రమంలో భాగంగా మేయర్ పై అసత్య ఆరోపణలు చేస్తూ అక్రమాలకు పాల్పడ్డారని దీనికోసం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు అందించడం దారుణమని అన్నారు. కడప మేయర్ సస్పెండ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న రాజకీయాలతో ప్రజాస్వామ్యంపై పూర్తిగా నమ్మకం పోతోందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న మేయర్ ను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని తెలిపారు.

## యువ రైతు ఆత్మహత్య



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వి కొత్తకోట గ్రామంలో అప్పుల బాధ తాళలేక యువరైతు కోనంపల్లి రవి(27) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. విడపనకల్ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కొత్తకోట గ్రామానికి చెందిన కోనంపల్లి గోవింద రాజులు, ప్రమీల దంపతుల కుమారుడు రవి గత కొన్ని సంవత్స రాలుగా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారిని పెట్టబడులు లక్షల్లో రూపాయలు అప్పులు చేసి వెచ్చించి పంటలు పండించిన సరైన పంటలు రాకపోవడంతో అప్పుల భారం అధికమై మనస్థాపానికి గురై బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు కేసు నమోదు చేశామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.